నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 23, డిసెంబర్ 2024 | పేజీలు: 04



## కేంద్ర హోంమంత్రి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

### ఎంపి రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

పార్లమెంటులో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అలాగే ఆయన్ను కేబినెట్ పదవి నుంచి తప్పించాలని నాగర్‌కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు డిమాండు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు బీఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో రైతుబంధు నిధులను రియల్ ఎస్టేట్ భూములకు, స్టేట్ హైవే, నేషనల్ హైవే, గుట్టలు, రాళ్లు రప్పలపై రూ.22వేల కోట్లు రైతులకు వ్యతిరేకంగా రైతు బంధు పేరుతో ఇచ్చారని, వారి ముగ్గురి పైన కేసు వేయాలని మల్లురవి డిమాండు చేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ప్రతిపక్షంలోకి వచ్చి ఒక్క సంవత్సరం అయ్యిందన్న విషయాన్ని మరచిపోయి కేటీఆర్, హరీశ్‌రావు ఇంకా తామే అధికారంలో ఉన్నామన్న ఊహలో మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల మాఫీ చేసిందని, గతంలో వారు రూ.లక్ష మాఫీ అని నాలుగైదు కంతుల్లో వేస్తే అవి వడ్డీలకే సరిపోయాయని దుయ్యబట్టారు. 64 సంవత్సరాల ఏలుబడిలో రూ.70వేల కోట్ల అప్పుతో రిచ్ స్టేట్‌గా తెలంగాణను బీఆర్ఎస్‌కు అప్పగిస్తే రూ.712 కోట్ల అప్పులు చేసి ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. అధికారం వచ్చిన తర్వాత రూ.72వేల కోట్ల వడ్డీ కట్టామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. వడ్డీ కట్టేది లేకుంటే ఇచ్చిన మిగతా 2లో..

## పెబ్బేరు జాతీయ రహదారి దోపిడీ దొంగల అరెస్ట్

### రూ.7లక్షల విలువైన బంగారం, మొబైల్స్, బైకు స్వాధీనం

- దోపిడీ జరిగిన క్షణాల్లోనే సమాచారం అందుకొని హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్పీ గిరిధర్
- ఎస్పీ గిరిధర్‌తో పాటు ప్రత్యేక టీంను అభినందించిన మల్టీజోన్-11 ఐజి సత్యనారాయణ

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు దగ్గర 44వ జాతీయ రహదారి పక్కన నిలిపిన వాహనంపై ఈ నెల 18న దోపిడీ దొంగలు దాడి చేసి బంగారం ఎత్తుకెళ్లిన దుండగులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మల్టీ జోన్-11 ఐజి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటన వివరాలను మిగతా 2లో..



## నల్లమలను టూరిజం హబ్‌గా మారుస్తాం

### రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే వంశీకృష్ణ



అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-డిసెంబర్ 22:

నల్లమల ప్రాంతంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయంను సందర్శించి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ.. నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రాంతాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది వాటిని టూరిజం హబ్‌గా మారుస్తూ నల్లమల ప్రాంతాన్ని అభివృద్ధి మిగతా 2లో..



# పెబ్బేరు జాతీయ రహదారి దోపిడీ దొంగల అరెస్ట్



(మొదటి పేజీ తరువాయి..)

వెల్లడించారు. జగిత్యాల జిల్లాకు చెందిన ఓ కుటుంబం తీర్థ యాత్రల పేరిట తిరుపతి, అరుణాచలం వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించి తిరుగు ప్రయాణంలో భాగంగా పెబ్బేరు సమీపంలోని జాతీయ రహదారి పక్కన డ్రైవర్ సంతోష్ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో తమ వాహనాన్ని నిలిపి నిద్రకు ఉపక్రమించారు. అదే సమయంలో కారుకు అతి దగ్గరలో రెండు చెరుకు ట్రాక్టర్లను నిలిపి ట్రాక్టర్ డ్రైవర్లతోపాటు మరో నలుగురు ద్విచక్ర వాహనాలపై వచ్చి నిద్రిస్తున్న వారిపై రాళ్లు కర్రలతో దాడి చేసి బంగారం, మొబైల్స్ దొంగిలించుకుని వెళ్లిపోయారు. తీవ్రంగా గా యపడిన పర్యాటకుల ఆర్తనాధాలతో జాతీయ రహదారిపై వెళ్లే వారు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అదే సమయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు సమాచారం అందగానే ఆయన హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులను అప్రమత్తం చేసి టెక్నికల్ టీం, క్లూస్ టీంలను రంగంలోకి దింపి తీవ్ర స్థాయిలో విచా రణ ప్రారంభించారు. పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీ మ్‌లు తమదైన శైలిలో విచారణ ప్రారంభించడంతో రెండు రోజుల వ్యవధి లోనే నిందితులను గుర్తించి ఈ నెల అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులు మహారాష్ట్రకు చెందిన బద్రి గజానంద్ పింపాలే,



శ్రీరామ్ శివాజీ షిండే, సచిన్ సంతోష్ షిండే, సంజయ్ పవర్‌లను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరూ పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నిందితుల నుంచి బంగారు ఆభరణాలు, మూడు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు కలిపి మొత్తం 7 లక్షల విలువ ఉంటుందని అన్నారు. అనంతరం ఎస్పి రావుల గిరిధర్ స్పందించిన తీరుపై ఐజి సత్యనారాయణ ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే ప్రత్యేక టీంకు నేతృత్వం వహించిన పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుల్ నరసింహ భాస్కర్ నవీన్ గౌడ్ లను అభినందించి నగదు రివార్డును అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటే





శ్వరరావు, కొత్తకోట సిఐ రాంబాబు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, శ్రీరంగాపూర్ ఎస్సై రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నల్లమల్లను టూరిజం హబ్‌గా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి..)

చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమవంతుగా కృషి చేస్తానుఅన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నల్లమల ప్రాంతంలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికై ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా కృషి చేస్తాం. కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, దేవస్థానం పాలకమండల సభ్యులు, అర్చకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి భేషరతుగా క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి..)

హామీల మేరకు తులం బంగారం, మహిళలకు రూ.2500లు తదితర పథకాలను వెంటనే అమలు చేసేవారమని, త్వరలోనే వాటినీ నెరవేరుస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దిగజారడానికి బీఆర్ఎస్ పాలనే కారణమని పేర్కొన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం, గోపాల్‌పేట్ మండల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల యోధులు పీవీ రావు, కాకకు ఘన నివాళులర్పించిన అచ్చంపేట మాల మహానాడు నాయకులు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-డిసెంబర్ 22:

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీ రావు గారి వర్ధంతి, స్వాతంత్ర్య సమర యోధులు గుడిసెల వెంకటస్వామి కాక వర్ధంతి సందర్భంగా అచ్చంపేట పట్టణంలో మాల మహానాడు, ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ఆదర్శనగర్ కాలనీ లో పీవీ రావు భవన్‌లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు కె.ఆంజనేయులు మాట్లాడుతూ. పీవీ రావు, గుడిసెల వెంకటస్వామి కాక వీళ్ళిద్దరూ దళిత జాతి హక్కుల కోసం నిరంతరం శ్రమించి న మాల యోధులు అని కొనియాడారు. పీవీ రావు, గుడిసెల వెంకటస్వామి కాక లు వ్యక్తులు కారు శక్తులు అని వారి ఆశయ సాధన కోసం మనమందరము కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు కుంద మల్లికార్జున్, కె బాలస్వామి,రవీందర్, జనార్ధన్, అనీల్, వెంకటేశ్, శ్రీను వాస్, సుధాకర్ బాబు, పాండు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్‌ను జైలు అధికారులు బయటకి గెంటేశారు

- పబ్లిసిటీ కోసం సామాన్య ప్రజలతో చెలగాటమాడడం మంచిది కాదు.
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-డిసెంబర్ 22:



అల్లు అర్జున్ జైల్లో ఉండగా కోర్టు బెయిల్ మంజూరు చేసిన వెంటనే బయటకు వెళ్ళమంటే నా ఫ్యాన్స్ రావాలి అప్పుడే వెళ్తానని జైలు అధికారులతో వాగ్వాదానికి దిగితే, జైలు అధికారులు సినిమా హీరో అల్లు అర్జున్‌ను మెడబట్టి భయటికి గెంటి వేశారని, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ... పబ్లిసిటీ కోసం ఏమైనా చేసే అల్లు అర్జున్ తెలంగాణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం సిగ్గుచేటని అన్నారు. జైలు అధికారులతో మెడబట్టి గెంటి వేసుకోవడం ఏం అవసరం వచ్చిందని దీనిబట్టి చూస్తే అల్లు అర్జున్ ప్రజలను ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నాడో అర్థమవుతుందని పేర్కొన్నారు. సినిమా హీరోలకు ప్రతిదీ పబ్లిసిటీ కోసం ప్రయత్నిస్తున్నారని కానీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సామాన్య ప్రజల కోసం ఆలోచిస్తున్నారని అందుకోసమే ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఏమైనా జరిగితే వారికి న్యాయం చేసే విధంగా ఈ ప్రజా ప్రభుత్వం ఉంటుందన్నారు. అల్లు అర్జున్ ప్రభుత్వాన్ని లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అవమానకరంగా మాట్లాడితే వారికి బుద్ధి చెప్పడానికి తెలంగాణ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట యావత్తు తెలంగాణ ప్రజలంతా ఉన్నారని అన్నారు. ఫ్యాన్స్ కోసం పబ్లిసిటీ కోసం సామాన్య ప్రజలతో చెలగాటమాడడం మంచిది కాదు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే ఫిలిం ఛాంబర్ ముట్టడిస్తామని అన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-డిసెంబర్ 22:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వరం కొండపైకి రంగాపూర్ గ్రామం నుండి మిషన్ భగీరథ ద్వారా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మిషన్ భగీరథ పైపులైన్ పనుల కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ ఉమామహేశ్వర దేవాలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన అభివృద్ధి చేయడమే నా ముఖ్య లక్ష్యం అని ఉమామహేశ్వర దేవస్థానానికి తెలుగు రాష్ట్రాల తో పాటు పక్క రాష్ట్రాల భక్తులు కూడా శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన ఉమామహేశ్వర స్వామికి దర్శనము చేయడానికి వస్తున్నారు కావున ఇక్కడ వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా అభివృద్ధి చేస్తామని ఉమామహేశ్వర దేవస్థానానికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.అదేవిధంగా దేవాలయంలో ఎమ్మెల్యే వంశి కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాస చారి, ప్రజాప్రతినిధులు, అధికారులు, దేవస్థానం పాలకమండలి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు భక్తులు అభిమానులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)/ఆర్.భరత్-డిసెంబర్ 22: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మండిపడ్డారు. కాంగ్రెస్ ఏఐసిసి,పిసిసి పిలుపు మేరకు.. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. నాయకులు ఎవరైనా సభ్య సమాజం గౌరవించేలా మన వ్యాఖ్యలు ఉండాలని అన్నారు. రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడిపై ఉద్దేశపూర్వకంగా బీజెపి అనాలోచిత విధానంతోనే కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పెద్దల సభలో అంబేద్కర్‌ను అగౌరవ పరిచేలా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, మెగా రెడ్డి, పాల్గొంటున్నారన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ మండల బ్లాక్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# నీటి బిల్లులు మాఫీ జరిగేలా కృషి చేస్తాం





## కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 22:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పేద ప్రజలు భయపడవలసిన అవసరం లేదని, నల్లా బిల్లులు మాఫీ చేసేందుకు బిజెపి తరపున కృషి చేస్తామని, కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షులు జన్యావుల రామకృష్ణ అన్నారు. ఆదివారం 5వ వార్డు కాకగూడలోని బాలాజీ కాలనిలో స్థానికులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరిపోయినన్ని నీళ్లు ఇవ్వడం లేదని, నీటి సమస్య ఉందని అలాగే నీటి కోసం డబ్బులు కట్టాలని నోటీసులు ఇస్తున్నారని రామకృష్ణ ఎదుట స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం ద్వంద వైఖరితో కంటోన్మెంట్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని, సరిపడ నీల్లు ఇవ్వమని అడిగితే నీల్లు వాడుకుంటున్నందుకు డబ్బులు కట్టాలని ఇంటింటికీ బిల్లులు ఇచ్చేలా కంటోన్మెంట్ బోర్డు పై ఒత్తిడి చేస్తున్నారని బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ ఆరోపించారు. ప్రభుత్వం అన్ని నియోజక వర్గాల లాగా కంటోన్మెంట్ కు ఉచిత నీరు ఇవ్వాల్సింది పోయి నీటి కోసం బిల్లులు కట్టాలని కంటోన్మెంట్ బోర్డు కు నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కంటోన్మెంట్ తెలంగాణలో లేదా? కంటోన్మెంట్ లో నివసిస్తున్నది ప్రజలు కారా అని మండి పడ్డారు. ఉచిత నీళ్లు ఇవ్వమంటే కంటోన్మెంట్ బోర్డు కు 24 కోట్లు బిల్లు చెల్లించమని నోటీసులు పంపించిన దౌర్భాగ్యపు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఉచిత నీళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకోవడం దారుణమని, ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. గతంలో రేవంత్ రెడ్డి ఎంపీ గా ఉండి నయాపైసా కంటోన్మెంట్ కు కేటాయించలేదు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి అన్యాయం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి పక్కన పెట్టి తాగేందుకు నీల్లు లేకుండా చేసి గెలిపించినందుకు కక్షతీర్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఇబ్బంది పడొద్దు, బిల్లులు కట్టొద్దు తాడో పేడో తేల్చుకుందామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పై జంగ్ సైరన్ మోగించి నీటి కోసం ఉద్యమ తరహా లో పోరాటం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజలు భయబ్రాంతులకు గురికావొద్దని నీటి బిల్లులు మాఫీ జరిగేలా బిజెపి తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలగూడ బాలాజీ నగర్ వాసులు భిక్షపతి, శంకర్, గణేష్, రాజ్ కుమార్, విఠల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు దుప్పట్లు పంపిణీ

### -పేదలకు దుప్పట్లు అందజేస్తున్న మాగి ముఖేష్

నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు డిసెంబర్ 22:



మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు 20 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యులు చలి తీవ్రత తో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందించడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఒక వైపు చలి మరోవైపు డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున ఖమ్మం పట్టణంలో పరిసర ప్రాంతంలో రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...

## మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



బిజెపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నాచారంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ శక్తి కేంద్రం ఇంచార్జి రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 188,189,191, బూత్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులను సన్మానించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రకాష్, అనిత రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, సత్యనారాయణ, మల్లెల నర్సింగ్ రావు, రవి నాయక్, గోపాల్ గౌడ్, వినోద రెడ్డి, నవీన్, యోగేశ్వర్ రెడ్డి, అంజి, రాజిరెడ్డి, ఉదయ్ కిరణ్, పాదం వెంకటేష్, నరసింహారెడ్డి, నవీన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, అమర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలన్న విజయ డైరీ చైర్మన్ దొడ్ల నర్సయ్య యాదవ్

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ డిసెంబర్ 22



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల కేంద్రం అచ్చంపేట మండల అధ్యక్షులు, విజయ డైరీ చైర్మన్ దొడ్ల నర్సయ్య యాదవ్ మరియు యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ గురించి హేళన చేస్తూ అంబేద్కర్ అంబేద్కర్ అనడం అందరికీ ఫ్యాషన్ అయిందని దానికి బదులు బదులుగా దేవుడుని తలిస్తే స్వర్గానికి వెళ్తారని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు,అదే విధంగా రేపు మధ్యాహ్నం 2 గంటలకు అచ్చంపేట ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీసు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుందనారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ,ఎమ్మెల్సీ కుచకుళ్ళ దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కస్సిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొంటున్నారు కావున కాంగ్రెసు పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు అందరు ర్యాలికి పాల్గొని విజయవంతం చేయాల్సింది కోరుతున్నా. ఈ కార్యక్రమంలో రేణయ వినోద్ శక్రు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెడికల్ క్యాంపు అభినందనీయం

## శేనయ్ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 22:



శేనయ్ నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం, అభినందనీయమని, మల్కాజ్ గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అన్నారు. త్రిశక్తి సేవాసమితి నేతృత్వంలో శేనయ్ నర్సింగ్ హెూమ్ ఆస్పత్రి సౌజన్యంతో మల్కాజ్గిరి లోని ఆనంద్ బాబు కమ్యూనిటీ హాల్ లో క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, క్యాంపు నిర్వహకులు మచ్చేందర్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ క్యాంపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులో లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని, ఇలాంటి మెగా ఉచిత వైద్య శిబిరాల వల్ల వారికి సేవలు పొందే అవకాశం లభిస్తుందని, శేనయ్ నర్సింగ్ హెూమ్ యాజమాన్యం మల్కాజ్ గిరి పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు 200లకు పైగా ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించారని, డైరెక్టర్ అర్జున్ దీన్ దయాల్, అంకిత దీన్ దయాల్ డాక్టర్లు సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ క్యాంపు సహకారంతో రోగులు పరీక్షలు చేయించుకొని సేవలను పొందారు .సుమారు 800 మంది పైగా వైద్య శిబిరంలో సేవలను పొందారని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అక్షర రెడ్డి, సుష్మ రాథోడ్, సుమిత్ దుబేవర్, శ్రీకాంత్, క్యాంపు ఆర్గనైజర్ మచ్చేందర్, సూరజ్ ఉత్తమ్, సిబ్బంది రాకేష్, కన్నా, పాషా, ప్రవీణ్, త్రిశక్తి సేవ సమితి ప్రతినిధులు సూర్యకుమారి, రవికుమార్, శాస్త్రి, రాంబాబు, మురళి, కృష్ణ, సురేష్, శైలజ, సాయిబాబు,గాయత్రి, మాధవరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వామి భక్తులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి



రాయపర్తి మండలంలోని రావుల తండా విద్యానగర్ తండా జేత్రామ్ తండాకు కు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు నలభై ఒక రోజులు భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి వారిని పూజించి ఆదివారం రోజు రాయపర్తి గ్రామంలోని శ్రీ రామచంద్ర స్వామి దేవాలయంలో ఇరుముడులు కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు ఈ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఉష దంపతులు పాల్గొన్నారు.......

# ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు వెళ్లాలి





## -డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలో కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులైన తెలంగాణ ఎలక్ట్రిసిటీ నియంత్రణ కమిషన్ చైర్మన్ జస్టిస్ దేవరాజుల నాగార్జున, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.

ఇదే కళాశాలలో చదివి ప్రస్తుతం ఉన్నత స్థాయికి ఎదిగిన ఆర్ జె డి రాజేంద్ర సింగ్, గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సహా పలువురు తమ సహచర పూర్వ విద్యార్థులతో కలిసి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కళాశాల పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలిసి " సమాజంలో బాధ్యత కలిగిన పౌరులం అంటూ".. సమాజ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.తమకు విద్యా బుద్దులు నేర్పి ఉన్నత స్థాయికి చేర్చిన తమ గురువులకు ఘనంగా సన్మానించారు. కళాశాల స్థాపనకు కీలకమైన వ్యక్తి టైపు కృష్ణయ్య కూతురు సరళ ను, అప్పటి వనపర్తి ఎమ్మెల్యే జయరాములు కుమారుడు శ్రీనివాసులు ను, మరో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె జయంతి లను వేదికపైకి ఆహ్వానించి సన్మానించారు.

చాలాకాలం తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకరినొకరు కలుసుకున్న సందర్భంగా ఆత్మీయంగా పలకరించుకున్నారు. సరదాగా ముచ్చటించుకుని, ఒకరితో ఒకరు సెల్ఫీలు దిగారు. తాము కాలేజీలో చదువుకున్న రోజులని ఈ సందర్భంగా గుర్తు చేసుకొని ఆనందంలో మునిగితేలారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి పట్టణం విద్యాపర్తిగా పేరు గాంచిందని చెప్పారు. 1974లో స్థాపించిన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిందని, ఇక్కడ చదువుకున్న వారు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కూడా భవిష్యత్తులో కళాశాలకు, వనపర్తికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధికి, అదేవిధంగా కళాశాలలో ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించ డానికి జిల్లా కలెక్టర్ గా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.

ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థిగా తనవంతుగా లక్ష రూపాయల విరాళం ఇస్తున్నానని ప్రకటించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, సభాధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరావు, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, పూర్వ విద్యార్థులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కేతకి లేడీస్ ఎంపోరియమ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) డిసెంబర్ :22**

సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలోని, 10వ వార్డు నందు బగిలి శ్వేత- విష్ణు వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కేతకి లేడీస్ ఎంపోరియంను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటికాలంలో నిత్యం పెరిగే ఖర్చులకు గాను భర్తకు చేదోడు వాదోడుగా భార్య కూడా సంపాదిస్తే కుటుంబం మీద భారం పడకుండా ఉంటుందని ఈ సందర్భంగా పులిమామిడి రాజు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, బామిని రవి కుమార్, నర్సింలు గోల్డ్ స్మిత్, ప్రతాప్ రెడ్డి, తాలెల్మ రాము, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి పట్టణ కేంద్రంలోని మారెమ్మ కుంట హెబ్రోన్ చర్చి నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు మరియు వనపర్తి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల. ఆంజనేయులు మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ మార్గం నందు ప్రతి ఒక్కరూ నడవాలని మరియు కుల,మత, వర్గ, బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వం చాటే సంప్రదాయం మన దేశ ప్రజలదని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు జిల్లా, ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు ,జిల్లా ప్రచార కార్యదర్శి విగ్నేశ్వర చారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గొర్ల శైలన్ కుమార్ , కెశపోగు సామెల్ పాల్గొని క్రైస్తవ సోదరులకు సెమీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బీరంగూడెం మల్లికార్జున స్వామి దేవాలయం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) డిసెంబర్ 22**

సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థ శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహాదేవ స్వామీజీ మహాదేవ మఠం వారు నిర్వహించిన సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ నా దేశం నా ధర్మం సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థ మరియు అన్ని సనాతన హిందూధర్మిక సేవా సంస్థల సంఘాల అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి గారు మరియు భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు మరియు వివిధ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# పెద్ద వంగర ప్రెస్ క్లబ్ రద్దు

## త్వరలో నూతన కమిటీ ఎన్నిక

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు డిసెంబర్ 22**

పెద్ద వంగర మండల కేంద్రంలో జరిగిన పెద్దవంగర ప్రెస్ క్లబ్ సమావేశంలో మండలం లోని జర్నలిస్ట్ సభ్యులందరూ పాల్గొని ప్రెస్ క్లబ్ అధ్యక్ష పదవులు తో పాటు కమిటీని రద్దు చేయడం జరిగింది మరల నూతన కమిటీని త్వరలో నిర్ణయించుటకు అంగీకారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్లు బుచ్చయ్య. గుల్లపల్లి సదానందం. బాలాజీ. తెలుగు ప్రభ కుమ్మరి రామ్మూర్తి.కందుల శ్రీశైలం.ఓరుగంటి సైదులు. రాయరపు రాజు. తులసి వేణు. జాటోత్ సుధాకర్. కుతాటి రమేష్. రాజశేఖర్. యాకయ్య. పాల్గొన్నారు

# ఇండ్లు కోల్పోతున్న పేదలకు న్యాయం చేయాలి

## ముఖ్యమంత్రితో చర్చించి బాధితులకు న్యాయం చేస్తా: ఎమ్మెల్యే శ్రీ గణేష్.

## జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి అందజేసిన బాధితులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిసెంబర్ 22:**

నేషనల్ హైవే 44 విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ లో కంటోన్మెంట్ బోయినపల్లి సంజీవయ్య నగర్ ప్రాంతంలో దాదాపు 120 మంది ఇండ్లు కొల్పోతున్న బాధితులు, తాడ్ బంద్ ముస్లీమ్ గ్రేవ్ యార్డ్ కమిటీ సభ్యులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ను కలిసి తమకు న్యాయం చేయాలంటూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... 1970 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ నాయకులు దామోదరం సంజీవయ్య కృషి వలన పేదలకు ఈ ఇండ్లు వచ్చాయిని మూడు తరాలుగా ఈ ప్రాంతంలో



నివాసం ఉంటున్నారని. ఎలివేటెడ్ కారిడార్ వలన తమ ఇండ్లు పోతున్నాయని తమను వేరే ప్రాంతానికి తరలిస్తే తమ ఉద్యోగాలు పిల్లల చదువులు జీవనాధారం అన్ని దెబ్బతింటాయని తన దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు చెప్పానని జంపన తెలిపారు. ప్రజల కోసం ఎమ్మెల్యే రావడంతో ఎమ్మెల్యేకు బాధితులు సమస్యను వివరించారని తెలిపారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ఎట్టి పరిస్థితులలోనూ నష్టం కలగకుండా ఎమ్మెల్యే స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన నష్టపరిహారం ఇప్పించే బాధ్యత అని బాధితులకు భరోసా ఇచ్చారన్నారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా మరో చోట ఇండ్లు కూడా కట్టించి ఇచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి మధుకర్, డి.ఎమ్ అశోక్, యాదవ రావు, రామారావు, ముస్లీమ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.